సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం । 1 । ఏప్రిల్ । 2024 । పేజీలు : 10



## కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కడియం కావ్య



2 లో

# కర్కశ ప్రభుత్వం



- రైతుల గోస పట్టించుకోకుండా ఢీల్లీ చుట్టు చక్కర్లు
- లక్షల ఎకరాల్లో పంటలు ఎండి రైతన్న కన్నీళ్లు పెడుతుంటే చీమ కుట్టినట్టైనా లేదు
- బాధ పడకంటి నీళ్లు, కరెంటు, రైతు భరోసా సాధించుకుందాం
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- దరావత్ తండాలో ఎండిన పంటలను పరిశీలించిన కేసీఆర్
- కొడుకు పెళ్లి చేయలేక పోతున్నానని విలపించిన అంగోత్ సత్తమ్మ
- ఐదు లక్షల సాయం ప్రకటించిన కేసీఆర్





హనుమకొండ సూర్య ప్రతినిధి/ జనగామ అర్బన్ , మార్చి 31, మేజర్ న్యూస్ : ఇది కర్కశ ప్రభుత్వమని రైతుల కష్టాలు కనీసం చీమ కుట్టినట్టైనా లేదని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు.ఆదివారం కేసీఆర్ పొలం బాట పట్టారు.. నీటిఎద్దడితో యాసంగి పంటలు ఎండి పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతుండడంతో రైతులను పరామర్శించే కార్యక్రమం చేపట్టారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం దరావత్ తండా లో ఎండిన పంట పొలాలను సందర్శించారు మిగతా 2లో..



## మాదిగలకు కడియం తీరని ద్రోహం

మాదిగలకు మొండిచేయి చూపిన కాంగ్రెస్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ

2 లో





## జిల్లాలో బలహీన పడుతున్న బీఆర్ఎస్

ఒక్కొక్కరుగా పార్టీకి దూరమవుతున్న నేతలు

అధికారం మారడంతో టీఆర్ఎస్ నేతల్లో స్తబ్దత

జిల్లాలో ప్రజాప్రతినిధులు ఉన్న కనిపించని బిఆర్ఎస్

సమర్థవంతమైన నాయకత్వం కోసం కార్యకర్తల ఎదురుచూపులు

మండల, గ్రామ పార్టీల మార్పుతోనే

మనుగడ సాధ్యం అంటున్న కార్యకర్తలు

8 లో


## జోరుగా మహ ముత్తారంలో పశువుల అక్రమ రవాణా..?

అటవీ గ్రామాలే లక్ష్యంగా అక్రమ దందా

గుట్టు చప్పుడు కాకుండా భారీ వాహనాల్లో కబేళలకు తరలింపు

గ్రామాలలో ఏజెంట్ల ద్వారా విక్రయాలు

లక్షల్లో దందా కనమరుగు అవుతున్న పశుసంపద... పట్టించుకోని అధికారులు



7 లో

# కర్కశ ప్రభుత్వం



మొదటి పేజీ తరువాయి..

రహదారి పక్కనే ఉన్న పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. పంట ఎందుకు ఎండింది ...? సాగు కు నీరు అందడం లేదా ... గత యాసంగి పంటలకు ఏ విధంగా సాగు నీరు అందింది. ఇప్పుడెందుకు అందడం లేదు అన్న విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు . పంటలు ఎండి పోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ధైర్యంగా ఉండి పోరాడి మన నీళ్లు మనం సాధించుకుందామని, 24 గంటల కరెంటును సాధించుకుందామని , రైతు రుణ మాఫీ ని, రైతు బంధు పోరాడి సాధించుకుందామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండి రైతన్న కన్నీళ్లు పెడుతుంటే ఏమాత్రం స్పందించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు.

ఇది కర్కశ ప్రభుత్వం రైతుల కష్టాలు కనీసం చీమ కుట్టినట్టైనా లేదని చెప్పారు. దుర్మార్గపు సీఎం రేవంత్ రెడ్డి రైతుల గోస ను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ రాజకీయాల పేరుతో చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు.

### రైతు కుటుంబానికి 5లక్షల ఆర్థిక సహాయం

పొలం ఎండి పోయింది కుమారుడి పెళ్లి పెట్టుకున్నాం నాలుగు బోర్లు వేసినా చుక్క నీరు రాక నాలుగు ఎకరాల పంట ఎందుకు పనికి రాకుండా పోయిందని అంగోతు సత్తెమ్మ కేసీఆర్ ముందు కన్నీటి పర్యంతమైంది. బోర్లు వేసిన నీళ్లు రాక పంటలు ఎండి పోయి దాదాపు నాలుగైదు లక్షల అప్పు అయిందని ఆమె విలపించారు. పెళ్లి చేయడానికి ఇప్పుడు డబ్బులు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది. స్పందించిన కేసీఆర్ సత్తెమ్మ కుమారుని వివాహ ఖర్చు నిమిత్తం ఐదు లక్షల రూపాయలు అందిస్తామని అక్కడికక్కడే ప్రకటించారు. కేసీఆర్ వెంట జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ రవీందర్ రావు , చల్లా ధర్మా రెడ్డి స్థానిక నేతలు పాల్గొన్నారు.







## కాంగ్రెస్‌లో చేరిన

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కడియం కావ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 31, మేజర్ న్యూస్ : మాజీ ఉప ముఖ్యమంత్రి , స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కడియం కావ్యతో కలిసి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిపిసిసి ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి , సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. హైదరాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకున్న కడియం శ్రీహరి , కావ్య కు టిపిసిసి ఇంచార్జ్ దిపాదాస్ మున్షి , సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి అహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కడియం శ్రీహరి తో పలు విషయాలపై చర్చించారు. వీరితో పాటు వేం నరేందర్ రెడ్డి, రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాదిగలకు కడియం తీరని ద్రోహం



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 31, మేజర్ న్యూస్: మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాదిగ నాయకులకు తీరని ద్రోహం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ ఆరోపించారు. ఆదివారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంద క్రిష్ణ మాట్లాడుతూ కడియం శ్రీహరి తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ మదిగలను రాజకీయంగా ఎదగనివ్వకుండా అణగద్రొక్కాడని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాదిగ బిడ్డలైన స్టేషను ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, వరంగల్ సిటింగ్ ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట మాజీఎమ్మెల్యే ఆరూరి రమేష్ కడియం శ్రీహరి కారణంగానే బీఆర్ఎస్ పార్టీని వీడారని అన్నారు. తాటికొండ రాజయ్య కు స్టేషను ఘన్ పూర్ టికెట్ రాకుండా అడ్డుకొని తానే టికెట్ తెచ్చుకున్నాడని, ప్రస్తుతం లోకసభ ఎన్నికల సమయంలో సిటింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కు, ఆరూరి రమేష్ కు రాకుండా తన కూతురు కడియం కావ్య కు టికెట్ తెచ్చుకొని అవకాశ వాదంతో వారికి అన్యాయం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారని విమర్శించారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా రాష్ట్రంలో మాదిగలకు మొండిచేయి చూపిందని విమర్శించారు.

రాష్ట్రంలో ఎస్సీ లలో అత్యధిక సంఖ్యలో మాదిగలు ఉన్నా ఒక్క ఎంపీ సీటు కేటాయించలేదన్నారు. నాగర్ కర్నూల్ లోకసభ స్థానంలో ఎస్సీ లలో మాదిగలు ఎనబై శాతం ఉంటే మాలలకు కేటాయించారని, పెద్దపల్లి లోకసభ స్థానంలో ఎస్సీ లలో 75 శాతం ఉన్న మాదిగలకు కాకుండా మాలలకే టికెట్ కేటాయించారని అన్నారు. ప్రస్తుతం వరంగల్ లోకసభ స్థానంలో కూడా బైండ్ల సామాజిక వర్గంగా చెపుతున్న కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య కు టికెట్ కేటాయించారని అన్నారు. ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో మాదిగలు గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ జలాలను విడుదల చేసి

# రైతుల పంటలను కాపాడాలి



### తాగునీటి ఎద్దడిని నివారించాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లుసుధాకర్ రెడ్డి

కురవి ,మార్చి31,మేజర్ న్యూస్ (సూర్య): బోర్లు, బావులలో నీరు అడుగంటి పోవడంతో రైతులు వేసిన వరి పొలాలు ఎండిపోతున్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ జలాలను విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం కురవి గ్రామ శివారులో ఎండిపోయిన పంట పొలాలను సిపిఐ బృందం నల్లు సుధాకర్ రెడ్డి, కరణం రాజన్న,తురక రమేష్ లు సందర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వందలాది ఎకరాలలో తీవ్ర నీటి ఎద్దడి వలన ప్రభుత్వం సరైన సమయంలో స్పందించకపోవడం తో నోటి దగ్గరకొచ్చినపంటలు ఎండిపోయాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ జలాలచే చెరువులను కుంటలను నింపి రైతుల పంటలను సంరక్షించాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంటలను వ్యవసాయ అధికారులు సర్వే చేసి పంట నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పాలేరు రిజర్వాయర్లు నీరు అడుగంటి పోవడంతో మిషన్ భగీరథ నీళ్లు వచ్చే అవకాశం లేనందున ముందు జాగ్రత్తగా ప్రభుత్వం తాగునీటి ఎద్దడిని నివారించడానికి గ్రామాలలో బావులను, బోర్లను,మోటార్లను మరమ్మతులు చేయించి తాగునీటి ఎద్దడిని నివారించాలని కోరారు.

# బిజెపి ఐటీ, సోషల్ కన్వీనర్ల నియామకం



### బిజెపి పార్టీ బలోపేతానికి ఐటీ, సోషల్ మీడియా రెండు కళ్ళు

### బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 31 (మేజర్ న్యూస్): ప్రస్తుత డిజిటల్ కాలంలో ఐటీ, సోషల్ మీడియా పార్టీ బలోపేతానికి అత్యంత ఉపయోగ కరమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుల నియామకాల కార్యక్రమం జరిగింది. ఆదివారం జరిగిన ఈ సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హజరైయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐటి, సోషల్ మిడియా జిల్లా కన్వీనర్ గా దాసరి వెంకటేష్ యాదవ్, ములుగు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ గా లకావత్ రాజ్ కుమార్ లకు నియమక పత్రలను అందించడం జరిగింది. అనంతరం నూతనంగా ఎంపికైన దాసరి వెంకటేష్ యాదవ్, లకావత్ రాజ్ కుమార్ లు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు పార్టీ అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రతి ఒక్కరికి చేరవేరుస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు నగరపు రమేష్, శీలమంతుల రవీంద్ర చారి, భూక్యా జవహర్ లాల్, జినుకల కృష్ణాకర్ రావు, జాడి రామరాజు, బీజేవైఎం అధ్యక్షులు రాయంచు నాగరాజు, రవి రెడ్డి, బొజ్జ సిద్ధార్థ, దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.





## వెంకటాపురం మండలంలో

# పోలీసులు అలర్ట్



వెంకటాపురం నూగూరు మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద ప్రధాన రహదారులపై ఎస్సైలు అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం ముమ్మరంగా వాహన తనిఖీలను చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తనిఖీలను ముమ్మరం చేసినట్లు వారు తెలిపారు. , వెంకటాపురం మండలాలు మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతాలు గనుక పోలీసులు అలర్ట్ అయ్యారు ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు

## ఈస్టర్స్ డే పండుగ

## వేడుకలలో కాంగ్రెస్ నాయకులు

### ఘనంగా జరుపు కున్న క్రైస్తవ సోదర సోదరీమణులు



తొర్రూర్ మార్చ్ 31 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ చర్చిలో ఈస్టర్స్ డే పండుగను క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి చర్చిలో కేక్ కట్ చేసిన టి.పి.సి.సి .మాజీ కార్యదర్శి నిరంజన్ రెడ్డి. కార్యక్రమంలో చర్చి పాస్టర్ తో పాటు తొర్రూర్ వైస్ ఎంపీపీ హనుమాండ్ల .తిరుపతిరెడ్డి, తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమ రాజశేఖర తొర్రూర్ మాజీ సర్పంచ్ లు చాపల .బాపు రెడ్డి పెదగాని. సోమయ్య ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్పీ తిరుపతిరావు ఆధ్వర్యంలో

## పోలీసుల విస్తృత తనిఖీలు



కేసముద్రం, మార్చి 31, మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంటు ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆదివారం మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు ఆధ్వర్యంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ఐ ఎం.వంశీధర్, పోలీసు సిబ్బంది కేసముద్రం రైల్వే స్టేషన్ లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు రైల్వే స్టేషన్ లో ఉన్న ప్రయాణికుల వివరములు అడిగి తెలుసుకోవడంతో పాటు వారి వద్ద ఉన్న బ్యాగులను పరిశీలించారు.

# అసంఘటిత కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు

### కార్మికశాఖ, సి. ఎస్ .సి హెల్త్ కేర్ సంయుక్తంగా నిర్వహణ

ఆత్మకూర్ మార్చి 31, (సూర్య న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ సిఎస్సి హెల్త్ కేర్ సంయుక్తంగా అసంఘటిత కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షా శిబిరం నిర్వహించారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో అసంఘటిత కార్మికులకు 52 రకాల వివిధ వైద్య పరీక్షలను నిర్వహించేందుకుగాను కార్మికుల నుండి రక్త నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా డిస్టిక్ కో ఆర్డినేటర్ వి.హరీష్, క్యాంపు కోఆర్డినేటర్ ఎం .నాగరాజు మాట్లాడుతూ కార్మికుల దగ్గర నుండి సేకరించిన రక్త నమూనాలను లేబొరేటరీలలో పరీక్షించి వారం రోజులలో సెల్ ఫోన్ ద్వారా సంక్షిప్త సమాచారం ఇవ్వబడుతుందని, అనంతరం రిపోర్ట్స్ ను జి పి కార్యాలయంలో వద్ద తీసుకోవచ్చని పేర్కొన్నారు. కాగా కార్మికులకు తెలియకుండానే వివిధ రకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయని వాటిని పరీక్షల ద్వారా తెలుసుకున్నప్పుడు సత్వరమైన చికిత్స తీసుకోవచ్చని దీంతో ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని సూచించారు. ముఖ్యంగా కార్మికులకు రక్తపోటు, మధుమేహం వచ్చినట్లు చాలామందికి తెలియదని, అది కేవలం పరీక్షలు చేసినప్పుడే తెలుస్తుందని తద్వారా డాక్టర్లను సంప్రదించి ఔషధాలు స్వీకరించినప్పుడు ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి హెల్త్ కేర్ సిబ్బంది ఎస్. కిషోర్, వి. సాయికుమార్ ,బి భరత్, ఏ సందీప్, బి.భావన ,ఎండి కరిష్మా తదితరులు పాల్గొన్నారు.







## ప్రమాద బాధితుడికి పరామర్శ



టేకుమట్ల మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి తిరుపతి గత ఐదు రోజుల క్రితం ఆసిరెడ్డిపల్లి వద్ద బైక్ యాక్సిడెంట్ లో తన కుడి కాలు విరగడంతో గార్డెన్ హాస్పిటల్ హనుమకొండ లో చికిత్స పొందుతున్న ఆరేపల్లి తిరుపతిని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆసుపత్రిని సందర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ నీకు అండగా ఉంటుందని అధైర్య పడవద్దని, పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆరెపల్లి తిరుపతి త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను అని ఆయన అన్నారు. చికిత్స పొందుతున్న తిరుపతికి మెరుగైన వైద్యం అందించాలనిఆసుపత్రి సిబ్బందికి, డాక్టర్ తో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడినట్లు తెలిపారు.

## మరణం గెలిచిన వీరుడు యేసుక్రీస్తు



### ఘనంగా ఈస్టర్ వేడుకలు

### జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్

### అధ్యక్షులు పిల్లి కుమారస్వామి

కేసముద్రం,మార్చి 31, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో గల అగాపే ఫుల్ గాస్పల్ చర్చ్ లో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పిల్లి కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ..మానవాళి రక్షణ కొరకు ఏసుక్రీస్తు ఒకానొక శుక్రవారం రోజున సిలువ మీద తన విలువైన రక్తమును చిందించి, మరణించడంతో తనను సమాధి చేసారని,ఆయన చనిపోక ముందే చెప్పినట్టు మూడవ దినమున అనగా ఆదివారం రోజున మృత్యుం జయుడుగా లేచియున్నాడని తెలిపారు. ఈ ప్రపంచం అంతటిలో ఒక్క యేసయ్య సమాధి మాత్రమే ఇప్పటికీ ఖాళీగానే ఉందని, అందువల్ల ప్రపంచమంతా ఈరోజును ఈస్టర్ సండేగా జరుపుకుంటారని తెలిపారు.

ఏసుక్రీస్తు మరణాన్ని గెలిచి తిరిగి లేచినందువలన మానవాళి పాపముల నుండి వారిని విడిపించే రక్షకుడిగా ఉన్నాడ న్నారు. ఈస్టర్ సందర్భంగా భక్తులందరూ తెల్లవారుజాముననే మేల్కొని యేసుక్రీస్తు కు జయగీతాలు పాడి , ప్రార్థనలు చేసి ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో డోలి రాములు ,చేతి సతీష్ , సంతోష్,కర్ర నరసింహారెడ్డి, పూస యాకయ్య,దాసరి యాకాంబ్రం,ప్రశాంత్, పూస అంజయ్య, వెంకటేశ్వర్లు ,జిన్నా సారయ్య,పిల్లి సరిత, క్రాంతి ,శ్రీధర్, కృపాకర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి దండ్రులను కోల్పోయిన పిల్లలకు
# అండగా సమ్మిగౌడ్ ఫౌండేషన్



### దుర్గం శోభ కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్
### బియ్యం,నిత్యావసర సరుకులు అందజేత

కేసముద్రం,మార్చి 31, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కేసముద్రం విలేజ్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీకి చెందిన దుర్గం శోభ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల ద్వారా మృతురాలు శోభ భర్త ధర్మయ్య సైతం ఈ మధ్యకాలంలోనే మృతి చెందడంతో వారి ఇద్దరు కుమారులు దేవేందర్, అమర్, కుమార్తె అఖిల దీనస్థితిలో ఉన్నారని తెలుసుకున్న సమ్మయ్య గౌడ్ తన విశాల హృదయంతో మృతుల పిల్లల నిలువ నీడ కొరకై సహాయం అందజేస్తానని, అదే విధంగా పిల్లల చదువుకు ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చి తన ఔన్నత్యాన్ని చాటుకు న్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సమ్మి గౌడ్ నిరు పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆపదలో అండగా నిలుస్తూ,తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆపద్బాంధ వుడిలా అండగా నిలుస్తున్నారని అభినందించారు. అదేవిధంగా అదే కాలనీకి చెందిన కొమ్ము భాగ్యమ్మ వెంకన్న ల కుమారుడు మధు అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స జరుగగా విషయం తెలుసుకున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని సైతం పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,రాజా, వీరేందర్,కత్తెరసాల శ్రీను, కీర్తి సురేందర్, మాసాడి శ్రీను,చిట్ల రవి, ఎన్నమాల మహేందర్,అజ్మీర రమేష్, పెండెల లక్ష్మణ్,పందుల సారయ్య,కొమ్ము నిఖిల్, వల్లందాస్ శ్రీనాథ్,మహేష్ వల్లందాస్,వల్లందాస్ అశోక్,పందుల సంగీత్, వల్లందాస్ కళ్యాణ్, కొమ్ము రామకృష్ణ, కొమ్ము యాకయ్య,వల్లందాసు శేఖర్,షేక్ యాకూబి,షేక్ బూబమ్మ,కొమ్ము వెంకన్న, వల్లందాసు దేవదానం, గూడెల్లి సోమయ్య, వల్లందాసు సామేలు, పందుల యాకయ్య, వల్లందాసు సుదర్శన్, పందుల ఎల్లమ్మ,దుర్గం మేరమ్మ,దుర్గం సావిత్ర తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రవేశాలను బలోపేతం చేయడం కోసం కృషి

ఏటూరునాగారం మార్చి 31మేజర్ న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలను పెంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యను బలోపేతం చేసేందుకు గాను రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో ప్రవేశాల ప్రక్రియను చేపట్టారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడారి సురేందర్ రెడ్డి రాష్ట్రంలో తొలిసారిగా ఏజెన్సీ ప్రాంతంలో అడ్మిషన్ల ప్రక్రియను అత్యంత ముందస్తుగా ప్రారంభించాలనే సంకల్పంతో ఆదివారం ఆయన తన బృందంతో కలిసి ఏటూరు నాగారంలో ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రం లోని విద్యార్థుల ఇళ్లల్లోకి తిరుగుతూ ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాల్సిందిగా ప్రిన్సిపల్ జే చిన్నాతో కలిసి విద్యార్థులకు చెప్పారు.ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న కోర్సుల్లో ప్రవేశం పొందితే తృతీయ సంవత్సరం పూర్తయ్యేలోపే ప్రభుత్వ కామ ప్రైవేటు ఉద్యోగాలు లభించేందుకు ప్రిన్సిపాల్ చిన్న అధ్యాపకులు కృషి చేస్తున్నారని విద్యార్థుల భవిష్యత్తును బంగారు బాటలో నడిపిం చేందుకు ప్రయత్నిస్తున్నారని విద్యార్థులకు వారి తల్లిదం డ్రులకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు రామాలయం సెంటర్లోని పవన్ ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు కళాశాల ప్రత్యేకతను వివరిస్తూ ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరాల్సిందిగా అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాల్సిందిగా కోరుతూ ముద్రించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న కార్యదర్శి రవికుమార్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి రవికుమార్హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, కార్యదర్శి రవికుమార్, వరంగల్ జిల్లా కార్యదర్శి బి రమేష్, మురళి, భగీరథ్, ఏటూరు నాగారం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రవీందర్ నవీన్, సంపత్,సురేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని సన్మార్గం వైపు నడిపించే వారే నిజమైన గురువులు

### సామాజిక సమరసత వేదిక అఖిలభారత
### కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్

హనుమకొండ టౌన్, మార్చి 31, మేజర్ న్యూస్ : సమాజాన్ని సన్మార్గం వైపు నడిపించే వారే నిజమైన గురువులని ఆ కోవకు చెందిన వారిలో ఆముదాల దాత మహర్షి ముందు వరుసలో ఉంటారని సామాజిక సమరసత వేదిక అఖిలభారత కళా విభాగం కన్వీనర్ ఆప్పాల ప్రసాద్ అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు,ప్రభుత్వ అభ్యసన ప్రాథమికోన్నత పాఠశాల, లష్కర్ బజార్ ప్రధానోపాధ్యాయులు ఆముదాల దాత మహర్షి ఉద్యోగ విరమణ కార్యక్రమం ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సామా జగన్మోహన్ స్మారక భవనంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిం చారు. తపస్ జిల్లా అధ్యక్షులు బత్తిని వీరస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన





ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా అప్పాల ప్రసాద్ పాల్గొని ప్రసంగిస్తూ ఉద్యోగ విరమణ అంటే బాధ్యత మరింతగా పెరిగిందని అర్థం చేసుకోవాలన్నారు. సేవ, త్యాగం అని ధ్యేయ వాక్కులతో ఈ దేశం నడుస్తుందని ఉద్యోగ విరమణ పొందిన వారు ఈ దిశలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ , సరస్వతి విద్యాపీఠం రాష్ట్ర సహకారదర్శి ఏ. చంద్రకాంత్ రెడ్డి , విద్యా భారతి దక్షిణ క్షేత్ర శిక్షణ ప్రముఖ్ రావుల సూర్యనారాయణ, గౌరవ అతిథిగా హనుమకొండ డిస్టిక్ కోఆర్డినేటర్, క మ్యూనిటీ మొబిలైజేషన్ ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్, విశిష్ట అతిథులుగా హనుమకొండ ఎం.ఈ.ఓ ఎర్ర రామ్ కిషన్ రాజు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వరంగల్ విభాగ్ సంఘ చాలఖ్ ఆచార్య చిలకమారి సంజీవ, అతిథులుగా ములుగు జిల్లా బీసీ సంక్షేమ అధికారి చిట్టి రెడ్డి రవీందర్ రెడ్డి, విద్వత్ పరిషత్ వరంగల్ విభాగ అధ్యక్షులు మారోజు సోమయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన ఆముదాల దాత మహర్షి దంపతులను విద్యావేత్తలు, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకులు చిదిరాల సుధాకర్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మునికుంట్ల సంగెం శ్రీనివాస్, తపస్ వివిధ జిల్లాల,అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

కన్నాయిగూడెం, మార్చి 31(మేజర్ న్యూస్ సూర్య): గత నాలుగు రోజులుక్రితం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి హన్మకొండ ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం 4 గంటలకు తుదిశ్వాస విడిచారు సునార్కని ఆశయ్య (46 ). ఆదివారం రోజున బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో చింతగూడెం మాజీ సర్పంచ్ దుర్గం నారాయణ,జాడి రాంబాబు, కుమ్మరి దుర్గారావు,మావూరి వెంకటయ్య,కుమ్మరి నాగార్జున,జనగాం సత్యం, సునార్కని సురేందర్, కావేరి పోలయ్య, అద్దాల నారాయణ,జనగాం చందర్ రావు,సునార్కని సూర్యారావు,యూత్ నాయకులు సునార్కని నాగర్జున తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగలు అరెస్ట్

### రెండు సెల్ఫోన్లు స్వాధీనం : పరకాల సిఐ రవి రాజు



పరకాల, మార్చి 31, సూర్య న్యూస్ : ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి వారి నుండి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పరకాల సిఐ రవి రాజు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తులు కూలి పని కోసం తెలంగాణ కు వచ్చి కాళేశ్వరం వైపు వెళ్లుతుండగా మార్గ మధ్యంలో పరకాలలో దిగినట్లు చెప్పారు. పని కోసం అక్కడక్కడ తిరిగే సరికి వారికి భోజనాలకు, చార్జీలకు డబ్బులు అయిపోవడంతో ఏదైన దొంగ తనం చేద్దామని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. పరకాల బస్టాండ్ లో భూపాలపల్లి కి వెళ్లే బస్సు వద్ద రద్దీ జనం ఉండడంతో అక్కడికి వెళ్లి ప్రయాణికుల జేబుల నుండి రెండు సెల్ ఫోన్‌లను దొంగలిం చినట్లు తెలిపారు. ఆదివారంపరకాల బస్టాండ్ కు వస్తుండగా పరకాల ఎస్సై తన సిబ్బందితో పరకాల బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఇద్దరు వ్యక్తులు కనబడగా వారిని పట్టుకొని విచారించగా వారు రెండు సెల్ ఫోన్లు దొంగిలించినట్లు ఒప్పుకో వడమే కాకుండా తాము ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఆకాష్, సమీర్ ప్రధాన్‌లుగా తెలిపారు. వారి నుండి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. దొంగల ను పట్టుకున్న ఎస్సై రమేష్, పిసి నాగరాజు, హెచ్జి సుధాకర్ లను సిఐ రవిరాజు అభినందించారు.

# పరకాలను అభివృద్ధి చేయకుండా తీరని అన్యాయం చేసిన ధర్మారెడ్డి



**పరకాలను జిల్లా కాకుండా అడ్డుకున్న చల్లా**

**ఉద్యమ కారుల ద్రోహి మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి**

**ఎమ్మెల్యే రేవూరిని విమర్శిస్తే పరకాల ప్రజలు తరిమి కొడుతారు**

**10 సంవత్సరాలలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వని ధర్మారెడ్డి**

**పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**



పరకాల, మార్చి 31, సూర్య న్యూస్ : పరకాలను అభివృద్ధి చేయకుండా పరకాలను అన్ని విధాలుగా నాశనం చేయడమే కాకుండా పరకాలను జిల్లా కాకుండా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అడ్డుకొని తీరని అన్యాయం చేశారని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. ఆదివారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పరకాల అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని విమర్శిస్తే ప్రజలు తరమి కొడతారని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో చల్లా ధర్మారెడ్డి నియంతృత్వ నిరంకుశ పాలన చేయడం వల్ల ప్రజలు చిత్తుగా ఓడించారని చెప్పారు. పరకాలకు నిధులు వస్తే వాటిని పక్క దారి పట్టించిన ఘనుడు చల్లా ధర్మారెడ్డిని పేర్కొన్నారు. చల్లా ధర్మారెడ్డి చేసిన అకృత్యాలను భరించ లేక ప్రజలు ఎమ్మెల్యే చల్లా పీడ వదిలించుకొని సంతోష పడుతున్నారని చెప్పారు. 100 రోజుల్లో ఐదు గ్యారంటీ లను సోనియా గాంధీ ఆదేశాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారని పేర్కొన్నారు. 250 కోట్ల పనులు తీసుక వచ్చానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేయాలని అనడం విడ్డూరమన్నారు. అన్ని డబ్బులు ఉంటే గత ప్రభుత్వంలో 100 పడకల ఆసుపత్రి ఎందుకు పూర్తి కాలేదని, డిగ్రి కాలేజి , చలి వాగు చెక్ డ్యాం, కంఠాత్మకూర్ బ్రిడ్జి పనులు ఎందుకు కాలేదని ప్రశ్నించారు. పరకాల ఎమ్మెల్య రేవూరి ప్రకాశ్ రెడ్డి చల్లాధర్మారెడ్డి లాగా సొంత పనికి నిధులు మళ్లించుకునే వ్యక్తి కాదని ,అభివృద్ధికి మారు పేరని అన్నారు. చల్లా ధర్మారెడ్డి నర్సంపేటకు వెళ్లి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేసిన అభివృద్ధి పరిశీలించిరావాలని అన్నారు. ధర్మారెడ్డి అన అభివృద్ధి కోసం నియోజకవర్గంలో చెరువుల మట్టి తవ్వి వేల కోట్ల రూపాయలు సంపాదించిన ఘనుడు అని పేర్కొన్నారు. పరకాలలో ఉద్యమ కారులను మోసం చేసిన వ్యక్తిగా చిరస్థాయిగా నిలబడతాడని ఎద్దేవ చేశారు. సమావేశంలో పూజారి సాంబయ్య గౌడ్, మాజీ ఎంపిపి పాడి కల్పనాదేవి, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, ఈర్ల చిన్న, ఒంటేరు రాంమూర్తి, క్రిష్ణయ్య, ఎండి రంజాన్ అలీ, కొలుగూరి రాజేశ్వర్ రావు, బుర్ర రాజమౌళి, పసుల లావణ్య రమేష్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, నల్లెల జ్యోతి అనిల్, బండి రాణి సదానందం, ఏకు రాజు, ఒంటేరు శ్రావణ్, పబ్బ శ్రీనివాస్, దుబాసి వెంకటస్వామి , మేరుగు శ్రీశైలం , ఎండి జాఫర్, విజయ, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకే కాంగ్రెస్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలి

### డప్పుల ర్యాలీతో మాదిగల నిరసన

హనుమకొండ టౌన్, మార్చి 31, మేజర్ న్యూస్ : వరంగల్ పార్లమెంట్ టికెట్ కాంగ్రెస్ పార్టీ మాదిగలకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన కొత్తపల్లి బిక్షపతి ఆధ్వర్యంలో హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి బిక్షపతి మాట్లాడుతూ రాష్ట్రంలో పార్లమెంటు సీట్లు మూడు ఎస్సీ కేటగిరికి చెందినవి ఉండగా అందులో రెండు మాలలకే కేటాయించి మూడవది వరంగల్ పార్లమెంట్ టికెట్ కూడా మాదిగ సామాజిక వర్గం ఉప కులానికి చెందిన కడియం శ్రీహరికి ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తుందని దీనిని తీవ్రంగా నిరసిస్తున్నామని అన్నారు. మాదిగలకు కాకుండా కడియం శ్రీహరి కి టికెట్ ఇస్తే మాదిగలంతా ఏకమై ఓడిస్తామని హెచ్చరించారు. మాదిగలకు వరంగల్ పార్లమెంటు టికెట్ కేటాయించకపోతే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ కు పట్టిన గతే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పడుతుందని అన్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ర్యాలీ నిర్వహించారు అంటూ పోలీసులు వారిని అడ్డుకొని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పర్మిషన్ లేకుండా ఎలాంటి ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వోక్కల రవీందర్, మునగాల బిక్షపతి, అల్వాల ఉమేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా మహ ముత్తారంలో పశువుల అక్రమ రవాణా..?






కాటారం (మహా ముత్తారం), మార్చ్ 31, మేజర్ సూర్య న్యూస్: అక్రమ రవాణాకు గురవుతున్న మూగజీవాలరోధన ఆలకించేవారు కరువయ్యారు. పశువులను కొనుగోలు చేసే నిబంధనలు తుంగలో తొక్కుతూ అక్రమ మార్గాన కబేళలకు తరలిస్తూ వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. భూపాలపల్లి జిల్లా మహ ముత్తారం మండలం పాత రేగులగూడెం గ్రామం కేంద్రం గా పశువుల అక్రమ రవాణా యదేచ్ఛగా సాగుతుంది. ఈ అక్రమ దందా గురించి పట్టించుకునే వారు లేకపోవడంతో కొన్ని నెలలుగా పగలు రాత్రి అని తేడాలేకుండా పశువుల రవాణా కొనసాగుతుంది. ప్రతిరోజు ఛత్తిస్గడ్, మహారాష్ట్ర, కాటారం డివిజన్ నది తీరక ప్రాంతాలలో పశువులను సేకరించి కంటైనర్, లారీలలో కుక్కి వాటిని హైదరాబాద్, కరీంనగర్, వివిధ ప్రాంతాల్లోని కబేళలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో వాటిని చిత్రహింసలను గురి చేస్తున్నారు. పశువుల కాళ్లు, శరీర భాగాలు విడిపోయి మూగజీవాలు అల్లాడిపోతా ఉన్నాయి. పశువులను చంపి అనేకమంది వ్యాపారులు లక్షలు గడుస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పశువుల అక్రమ వ్యాపారం పై దృష్టి సాధించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ఈ అక్రమ రవాణా ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో చూడడానికి కూడా పశువులు కనిపించని పరిస్థితి ఏర్పడుతుందని పశు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అటవీ గ్రామంలో దందా జరిగే తీరిలా

అటవీ గ్రామంలో నివసిస్తున్న అక్రమార్కులు మహారాష్ట్ర, చతిస్గడ్ కాటారం డివిజన్ గ్రామాలలో, ములుగు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఆవులు, పేయ్యదూడలు, దున్నపోతులను కొనుగోలు చేస్తుంటారు. సేకరించిన పశువులను పాత రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పోచంపల్లి గ్రామంలోనకు తరలించి అక్కడినుండి కంటైనర్ లారీలలో వంటి వాహనాలలో హైదరాబాద్, కరీంనగర్ వివిధ ప్రాంతాలలనీ కబేలాలకు చేరుకునేటట్లు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ దందాలో ఎవరికి అందాల్సిన వాటా వారికి అందుతూ ఉండటంతో చీకటి వ్యాపారం గప్చుప్ గా సాగుతోంది...

### సేకరించేది 10 మంది, తరలించేది ఒకరు

మహా ముత్తారం మండలం బోర్లగూడెంను కరీంనగర్ జిల్లాకు చెందిన పశువుల వ్యాపారి అడ్డాగా చేసుకొని , పదిమంది ఏజెంట్లను నియమించుకున్నాడు. ఆ ఏజెంట్లకు ముందుగానే అడ్వాన్స్ డబ్బులు ఇచ్చి పశువులు కొనుగోలు చేస్తున్నారు. పశువులను వివిధ ప్రాంతాల నుండి సేకరించి పాత రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో నిలువ చేస్తున్నారు. సాయంత్రం పగలు, రాత్రి సమయాలలో వాటిని కంటైనర్ లారీలలో ఎక్కించి పట్టణాలకు తరలిస్తున్నారు. వాహనాల్లో తరలించే ముందు ఎస్కార్ట్ వాహనాల్లో రక్షణగా ఉండి పశువులను తరలిస్తున్నారని సమాచారం. ఎక్కడైనా తనిఖీలు జరుగుతున్నాయని తెలిస్తే పశువులను తరలించే వాహనాలను దారి మళ్లించి మరో మార్గంలో వాటిని తరలిస్తున్నారు.

### పట్టించుకోని అధికారులు

అటవీ గ్రామాలలో జరిగే కార్యకలాపాలపై నిత్యం నిఘా ఉన్నప్పటికీ, ఈ అక్రమ దందాపై పోలీస్, రెవెన్యూ, గ్రామపంచాయతీ, సంబంధిత శాఖల అధికారులు పెద్దగా ఫోకస్ చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి. నిరంతరం జరిగే ఈ అక్రమ దందాపై పలు శాఖల అధికారులకు సమాచారం ఉన్న చూసి చూడనట్లు వివరిస్తున్నారని, ఆ వ్యాపారి పలువురు అధికారుల అన్నతోనే దంద చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

### ప్రత్యేక వాహనాల్లో రవాణా చేయాలి

నూతన రవాణా చట్ట ప్రకారం మూగజీవాలను తరలించేందుకు ప్రత్యేక రిజిస్ట్రేషన్ కలిగిన వాహనాలు ఉండాలి. వాహనాల్లో పశువులను తీసుకు పోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయవలసి ఉంటుంది. ఒక్కో పశువుకు మూడు మీటర్ల దూరంలో ఉండాలి, పశువులను ఆరు గంటల మించి రవాణా చేయరాదు. ఈ సమయం దాటితే అనువైన ప్రదేశాల్లో దించి మేత, నీరు అందించాలి .పేయ్యదూడలను, సూడి పశువులను తరలించడం నిబంధనలకు విరుద్ధం. కానీ ఈ నిబంధనలేవి అమలు కావడం లేదు. దళారులు మాత్రం ప్రత్యేక వాహనాల్లో కాకుండా వ్యాన్లు, ట్రక్కులు, లారీలు, కంటైనర్లలో పశువులను ఎక్కించి తీసుకపోతున్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సురేష్ కుమార్‌కు అభినందనలు వెల్లువ



భూపాలపల్లి టౌన్, మార్చి 31, సూర్య న్యూస్: భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సురేష్ కుమార్ ఎన్నికైన్నారు. హోరా హోరిగా జరిగిన ఎన్నికలలో సురేష్ కుమార్ గెలుపొందడంతో న్యాయవాదులంతా అనంద ఉత్సవంతో సంబరాలు జరుపుకున్నారు. సురేష్ కుమార్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా భూపాలపల్లి జిల్లా, వరంగల్, హనుమకొండ జిల్లాల నుండి కాకుండా పరకాల నుండి ఆయన అభిమానులు, న్యాయవాదులు భారీ సంఖ్యలో తరలి వచ్చి అభినందనలు తెలిపారు. పూలదండలతో ఘనంగా సన్మానించారు. శాలువలు కప్పి పూలమాలలు వేసి పుష్పగుచ్చం అందించి తమ అభిమానాన్ని చాటుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనను కలిసి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రతి వారిని పేరు పేరునా పలకరించి వారి తో కలిసి సురేష్ కుమార్ ఫోటోలు దిగారు.







# జిల్లాలో బలహీన పడుతున్న బీఆర్ఎస్



## కామారెడ్డి పల్లె, పోచారం , వెల్లంపల్లిపల్లి గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ప్రచార సభలు

పరకాల, మార్చి 31, సూర్య న్యూస్: పరకాల మండలం కామారెడ్డి పల్లె, పోచారం ,వెల్లంపల్లి గ్రామాలలో నేడు జరగబోయే ఎమ్మార్పీ ఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సంఘాల పరకాల నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, పరకాల నియోజకవర్గం కోఆర్డినేటర్ ఏకు శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తిక్క శీను మాదిగ ఆధ్వర్యంలో మూడు గ్రామాలలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏకు శంకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ నేడు జరగనున్న పరకాల నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని అన్నారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. వారు ఇచ్చే భవిష్యత్తు కార్యచరణతో ముందుకు సాగేందుకు ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎంఆర్పిఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



**ఒక్కొక్కరుగా పార్టీకి దూరమవుతున్న నేతలు**

**అధికారం మారడంతో టిఆర్ఎస్ నేతల్లో స్తబ్దత**

**జిల్లాలో ప్రజాప్రతినిధులు ఉన్న కనిపించని బిఆర్ఎస్**

**సమర్థవంతమైన నాయకత్వం కోసం కార్యకర్తల ఎదురుచూపులు**

**మండల, గ్రామ పార్టీల మార్పుతోనే మనుగడ సాధ్యం అంటున్న కార్యకర్తలు**



ములుగు, సూర్యప్రతినిధి మార్చి 31 (మేజర్ న్యూస్) : గతమెంతో వైభవంగా సాగిన బిఆర్ఎస్ ప్రస్థానం జిల్లాలో నేడు పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బిఆర్ఎస్ పార్టీ నేతల్లో కొన్ని రోజులపాటు సభ్యత వాతావరణం నెలకొంది. అయితే ఒక్కొక్కరుగా బిఆర్ఎస్ అగ్ర నేతలంతా కాంగ్రెస్ వైపు దృష్టిసారిస్తున్నారని ప్రచారం సాగడం, అందుకు తగ్గట్టుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేశవరావు, కడియం శ్రీహరి వంటి నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో ఆ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా పడ్డది. ములుగు జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా జడ్పిటిసిలు, ఎంపీటీసీలు ఉన్నప్పటికీ పార్టీ ఊసే ఎక్కడ కనిపించడం లేదు. ఇప్పటికే పలు మండలాల్లో మండల పార్టీ అధ్యక్షులు పార్టీకి తమ రాజీనామాలు పంపించి దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం దృష్టి సారించకపోతే జిల్లాలో పార్టీ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని కార్యకర్తలు వాపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు తమను పట్టించుకోలేదని, నేడు పార్టీలో కొనసాగుతున్న మద్దతు ఇచ్చే నేతే లేదని కార్యకర్తలు వాపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, గ్రామ కమిటీలను మార్పు చేస్తేనే పార్టీ మనుగడ కొనసాగే అవకాశం ఉందని కార్యకర్తలు వాపోతున్నారు. కాగా బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కార్యకర్తలకు ఏం మేరకు మనోధైర్యం నింపుతారో.. పార్టీని ఏ మేరకు ముందుకు నడిపిస్తారో వేచి చూడాల్సిందే.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



చిట్యాల, మార్చి 31 మేజర్ న్యూస్: మండలం కేంద్రంతో పాటు చల్లగరిగ సి ఎస్ ఐ చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పాస్టర్ దేవాదత్తం ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే చర్చికి వెళ్లి పలు గీతాలు ఆలపించి ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఈస్టర్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కొల్లూరి అశోక్, మరియమ్మ, సుధాకర్, సన్నీ, రవి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే బిజేపి బలం



**ప్రజలే మన బలగం**

**వరంగల్ పార్లమెంట్ బిజేపి అభ్యర్థి అరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం**

**బిజేపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి**

**కమలం గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి**

**బిజేపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 31, మేజర్ న్యూస్: కార్యకర్తలే బిజేపి బలమని ప్రజలే మన బలగమని బిజేపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ మామూనూర్‌లో గల విఎస్పి ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజేపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డిలు హాజరైన్నారు. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి నరేంద్ర మోదీ తోనే సాధ్యమన్నారు. ఓరుగల్లు ప్రగతి బిజేపి తోనే సాధ్యమన్నారు. గత పది ఏళ్లుగా దేశానికి సుపరిపాలన అందించి అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన నరేంద్రమోదీని మరోసారి ప్రధాని ని చేయడమే ప్రజా నిర్ణయమన్నారు. పార్టీ కార్యకర్తలే కమల వి కాసానికి పునాది మీరే బిజేపి గెలుపు మీదిగా నిర్ణ యించండి అన్నారు. లోక్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ బిజేపి అభ్యర్థి అరూరి రమేష్ ను గెలిపించి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరుద్దామన్నారు.

### కమలం గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి : అరూరి రమేష్

వరంగల్ లోక్ సభ ఎన్నికల్లో కమలం గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీ



తో గెలిపించాలని బిజేపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ పిలుపు నిచ్చారు. సమావేశంలో ఆరూరి రమేష్ మాట్లాడుతూప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని చెప్పారు. వరంగల్ పార్లమెంట్ సీటు ను ప్రధాని నరేంద్ర మోదీ కి కానుకగా ఇస్తే మరింత అభివృద్ధి జరిగేందుకు అవకాశం ఉందన్నారు. ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, గంట రవి కుమార్, కొండేటి శ్రీధర్, రాజేశ్వర్ రావు, వన్నాల శ్రీరాములు, ప్రదీప్ రావు , రాజ య్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తును మానవాళి ధ్యానించాలి



## ఘనంగా ఈస్టర్ వేడుకలు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మరణం గెలిచి తిరిగి లేచిన ఏసుక్రీస్తును మానవాళి ధ్యానించాలని తిమ్మరాయిని పహాడ్ పునీత రాయప్ప చర్చి ఫాదర్ తుమ్మ యాగారెడ్డి, చెన్నారావుపేట సిఎస్ఐ చర్చి రేవ సహోదర్ లు అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్, చెన్నారావుపేట, నెంబర్ వన్ కాలనీ, క్రీస్తు నగర్, జల్లి, గురిజాల, లింగగిరి, సూర్యాపేట తండ తదితర గ్రామాలలో ఈస్టర్ పండుగ(క్రీస్తు పునరుత్తాన) వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. భక్తులు తెల్లవారుజామున ఆలయాలకు చేరుకొని ప్రార్థనలు నిర్వహించారు. మల్లెపూలతో చర్చిలను సుందరంగా అలంకరించారు. అనంతరం ఈస్టర్ సందేశాన్ని అందించారు. ఈస్టర్ కు గుర్తుగా కోడిగుడ్లు, అరటి పండ్లు, ఖర్జూరాలను పంపిణీ చేశారు. ప్రార్థనలో స్త్రీల మైత్రి అధ్యక్షురాలు స్వప్న, వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్ గౌడ్, కొండవీటి ప్రదీప్ కుమార్, రెడ్డిమాసి కిషోర్, ఏటుకూరి జయరాజు, పాస్టేట్ సెక్రటరీ గోపు శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ బండారి బిక్షపతి, గట్ల రవీందర్, హనోక్, గాండ్ల



మంజుల, ఆకుల సుభాషిని, ముదురుకోళ్ల సాంబయ్య, గాండ్ల అరుణ్, సూర కార్తీక్, ప్రీతం, ప్రణయ్, ఉదయ్, మర్రి రమేష్, పెంతల శ్రీనివాస్, కందిక సునీల్, పృధ్వీరాజ్, పవన్, నవీన్, అజయ్, పూర్ణ, స్వామి, ఏలియా, సింగారపు అశోక్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### టీయూఎఫ్ ఫోరం జిల్లా అధ్యక్షులు యధండ్ల గట్టయ్య

మలహర్ రావ్, మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని టి యు ఎఫ్ జిల్లా అధ్యక్షులు గట్టయ్య డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ పునర్నిర్మాణంపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యారు. అంతకుముందు సిద్దిపేట అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని 250 గజాల స్థలం కేటాయిస్తూ ఉద్యమకారులకు ఉచిత బస్, ట్రైన్,పాస్ ఆరోగ్య కార్డు పెన్షన్ కల్పించాలని గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేస్తూ అసైన్ భూములకు సర్వహక్కులు కల్పించడంతోపాటు మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు సొంత కాలనీలు వడ్డీలేని రుణాలతో ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఇందులో జిల్లా ఉపాధ్యక్షులు రాజన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సమ్మక్క, మలహర్ రావ్ మండల అధ్యక్షులు ముడతనపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులు సభాపత్ నాగరాజ్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు బండారి యశోద, సీనియర్ ఉద్యమకారులు బడిదల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత గొడవలను అధికార పార్టీ పై రుద్దడం సిగ్గు చేటు

### ఇంచర్ల సంఘటన పై బిఆర్ఎస్ రాజకీయాలు

### కాంగ్రెస్ కార్యకర్త అశోక్ ఇంటిపై గుండాలతో దాడి చేయించింది బిఆర్ఎస్ పార్టీ

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 31 (మేజర్ న్యూస్): ములుగు మండలం ఇంచర్ల గ్రామములో శనివారం జరిగిన ఘటన పై పూర్తి స్థాయిలో పోలీస్ లు విచారణ చేపట్టాలని, ఈ సంఘటనపై బిఆర్ఎస్ నేతలు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ అన్నారు. ఈ మేరకు అశోక్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శనబోయిన అశోక్ పై ఇదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మామిడి అశోక్ కొంత మంది గుండాలతో ఇంటి పై దాడి చేసి అతనిని తీవ్రంగా కొట్టడంతో పాటు అతని బైక్ కారును ద్వంసం చెయ్యడంతో ఆత్మ రక్షణ కోసం కత్తి పడితే చంపడం కోసం అని బిఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం సిగ్గు చేటని గత కొన్ని సంవత్సరాలుగా శానాబోయిన



అశోక్, మామిడి అశోక్ లకు వ్యక్తిగత గొడవలు ఉన్నాయని, పలుమారు ఒకరి పై ఒకరు పోలీస్ స్టేషన్లో పిర్యాదులు కూడా చేసుకోవడం జరిగిందని అన్నారు. వ్యక్తిగతంగా జరిగిన గొడవను అధికార పార్టీ పై రుద్దడం హాస్యాస్పదం అని ఎద్దేవా చేశారు. 10 యేండ్లు పాలించిన బిఆర్ఎస్ పార్టీని మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించిన వాళ్ళ బుద్ది మారటం లేదని, బిఆర్ఎస్ నేతల లాగా కాంగ్రెస్ పార్టీ అక్రమ కేసులు పెట్టడం, ఇండ్ల పైన దాడి చెయ్యడం మా నైజం కాదని తప్పు చెయ్యం తప్పు చేసిన వారిని ఎంతటి వారైనాన ఒదలి పెట్టం అని హెచ్చరించారు. పోలీసులు శనివారం జరిగిన ఘటన పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కాంగ్రెస్ కార్యకర్త పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ గుండాలపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు

### బారీగా పానకం ధ్వంసం

### గుడుంబా, నల్లబెల్లం స్వాధీనం

### చట్ట వ్యతిరేకులపై కఠిన చర్యలు

### కురవి ఎస్సై గోపి



కురవి ,మార్చి 31,మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలంలోని నేరడ శివారు కాకులబోడు తండాలోని గుడుంబా స్థావరాలపై కురవి ఎస్సై గోపి తన సిబ్బందితో ఆదివారం దాడులు నిర్వహించారు. భారీగా బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గుడుంబా, నల్లబెల్లంను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై గోపిమాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, గుడుంబా, నల్లబెల్లం ఇతరత్రా వ్యాపారం చేసేవారు మానుకోవాలని హితవు పలికారు. గ్రామాలలోని ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో నూతన వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో ఏఎస్ఐ సదయ్య,తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్వతగిరి మండలం నుండి

# బిజెపిలోకి భారీ చేరికలు

పర్వతగిరి (మార్చ్ 31) సూర్యా న్యూస్: వర్ధన్నపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఋక్కి గార్డెన్ తిమ్మాపురం క్రాస్ రోడ్డు వద్ద జరిగినది. ఆ సమావేశం అనంతరం పర్వతగిరి మండలం బట్టు తండా గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు పట్టాపురం ఏకాంతం గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు.బీ.జే.పి పార్టీలోకి వచ్చినవారు బట్టు రాంబాబు, ఆశావత్తు వీరన్న, బట్టు సురేందర్, ఆశావత్ బద్రునాయక్, అనంతారం గ్రామానికి చెందిన బిక్షపతి తదితరులు చేరినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



గారు, రావు పద్మ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి ముత్తిరెడ్డి కేశవరెడ్డి, దేవేందర్ రెడ్డి రంజిత్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షుడు జాటోడు శ్రీనివాసు, కుడికాల శ్రీధర్, రంగు కుమార్ స్వామి గౌడ్, చీమల బిక్షపతి, డబ్బేట యాలాద్రి, బొట్ల మధు వినోద్ నాయక్ పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిని గాలికి వదిలేసిన స్పెషల్ ఆఫీసర్..!!




### స్పెషల్ ఆఫీసర్గా బాధ్యతలు మాత్రమే తీసుకున్నారు

### బాధ్యతాయుతంగా పని చేయడం లేదు..!

### గుక్కెడు మంచి నీళ్ల కోసం గ్రామస్థులు ఎదురుచూపు

### అర కొర పనులతో అవస్థలు

### పడుతున్న కస్తూరి నగర్ ప్రజలు

### ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్ గ్రామ సమస్యలపై దృష్టి సారించాలని గ్రామస్తులు డిమాండ్

బయ్యారం మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలం క్రితం సర్పంచుల పదవి కాలం ముగియడంతో అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులను నియమించారు ఆనాటి నుండి స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన అధికారులకు గ్రామపంచాయతీకి సంబంధించిన నిధులన్నిటికీ మరియు గ్రామ అభివృద్ధికి సంబంధించన పూర్తి బాధ్యత గ్రామ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ల దేనని ఉన్నత అధికారులు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం పరిధిలో ఏజెన్సీ గ్రామమైన కస్తూరినగరం గ్రామ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ గా బయ్యారం తహసిల్దార్ సదియా సుల్తానా బాధ్యతలు స్వీకరించారు.... ఆనాటి నుండి నేటి వరకు కస్తూరినగరం గ్రామపంచాయతీనీ కనీసం ఇంతవరకు సందర్శించలేదని, గ్రామ పరిధిలో శానిటైజషన్ చేయడం లేదని, వీధి దీపాలు వెలగడం లేదని, తాగునీరు విపరీతంగా ఉందని ఇలాంటి సమస్యలు అనేకంగా ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని,మా గ్రామ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కల్గించొద్దని మీకు మా గ్రామ పంచాయతీకి రావడం వీలు కాకుంటే మా గ్రామ సెక్రటరీకి చెప్పి మా సమస్యలను పరిష్కరించాలని సోషల్ మీడియా వేదికగా వాట్సప్ గ్రూపుల్లో గ్రామస్తులు పలు పోస్టులు పెడుతున్నారు. అలాగే గత వారం క్రితం కూడా ఘూఖఉఎఖి నిధులకు సంబంధించిన చెక్కులపై సంతకాలు పెట్టకుండా ఉద్దేశపూర్వకంగా ఆ ఫైల్ కావాలి ఈ ఫైల్ కావాలని మూడు నాలుగు రోజులు స్పెషల్ ఆఫీసరైనా తాహసిల్దార్ ఇబ్బంది పెట్టారని కస్తూరినగరం గ్రామస్తులు వాట్సాప్ గ్రూపులో మెసేజ్ లు పెట్టారు. అంతేకాదు ప్రత్యేక అధికారి తహసిల్దార్ కావడంతో మా గ్రామ సెక్రెటరీ అనేక ఇబ్బందులు పడుతున్నారని, మాకు స్పష్టంగా అర్థం అవుతుందని, దయచేసి మా గ్రామ అభివృద్ధికి సహకరించి మా సెక్రెటరీ సూచనల మేరకు తీర్మానాలు ఇవ్వాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేసుకున్నారు.ఇకనైనా ఆ గ్రామ స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ కస్తూరినగరం గ్రామపంచాయతీని సందర్శించి గ్రామ సమస్యలను పరిష్కరిస్తుందో లేదో వేచి చూడాలి మరి...



## శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ గౌరీ శంకర దేవాలయ ప్రతిష్టాపన

హనుమకొండ టౌన్, మార్చి 31, మేజర్ న్యూస్ : గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ భీమారం సాయి నగర్ కాలనీ జెండా శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ గౌరీ శంకర్ దేవాలయ ప్రతిష్టాపనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ కమిటీ నిర్వాహకులు ఆటికం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల మార్చి 30 నుండి ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు శని, ఆది, సోమవారాలలో సాయి నగర్ కాలనీ జెండా భీమారం గ్రామంలో శ్రీ గౌరీ శంకర,దుర్గ,గణేశ, సాయిబాబా పరిహార దేవత విగ్రహ ప్రతిష్టాపనలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే జరుపుటకు నిర్ణయించామని తెలిపారు. భగవత్ బంధువులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పార్వతి పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని కోరారు . ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు అటికం శంకర్ గౌడ్, చింతల లక్ష్మణ్ యాదవ్, శివ, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన తాడిచర్ల కాంగ్రెస్ నాయకులు



మలహర్ రావ్, మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ను మలహార్ మండలానికి చెందిన తాడిచర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్ గాంధీభవన్ లో శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. లోక్సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా దుద్దిళ్ల శ్రీధర్ బాబుని ఎన్నిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కష్టాలు తెలిసిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా జాతీయ నాయకత్వం ఎంపిక చేయడం దేశ ప్రజలకు లబ్ధి చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ... మెజారిటీ లోక్సభ సీట్లు గెలుస్తామన్నారు. ఇందులో మాజీ ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దన్నపునేని సురేష్ రావు, యువ నాయకులు బొబ్బిలి రాజు, ఇందారపు ప్రభాకర్, మల్లేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవ రత్న అవార్డుకు కృపాకర్ రాజు ఎంపిక



తొర్రూర్ మార్చ్ 31 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణానికి చెందిన కొనుగంటి కృపాకరరాజు అయ్యప్ప సేవారత్న అవార్డుకు ఎంపికైనారు. 31 మార్చ్ ఆదివారం అయ్యప్ప సేవార్థి ఐక్యవేదిక హైదరాబాద్ ఆధ్వర్యంలో పుష్పగిరి పీఠాధిపతులు, ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా సేవా రత్న అవార్డు అందుకున్నా రు.. అవార్డు అందించి కృపాకర్ రాజును శాలువాతో సత్కరించడం జరిగినది. గత మూడు దశాబ్దాలుగా అయ్యప్ప సేవకులుగా గుర్తింపు పొంది ఉమ్మడి వరంగల్ జిల్లాలతో పాటు పల్లి జిల్లాల్లో జరిగే అయ్యప్ప పడిపూజలకు గురుస్వామిగా గాయకుడిగా వేలాది మందికి సుపరిచితులు సుమారు 60 సార్లు అయ్యప్ప దర్శనార్థం తాను వెళ్లడమే కాకుండా తన శిష్య బృందాలను దర్శింపజేసి అయ్యప్ప భక్తులుగా సన్మార్గం లోకి మార్చడం జరిగినది.. కృపాకర్ రాజ తండ్రి ఉత్తమ ఉపాధ్యాయులు కే. మూర్తి రాజు . అవార్డు అందుకున్న సందర్భంగా కృపాకర్ రాజు ,మాట్లాడుతూ రాష్ట్ర అయ్యప్ప సేవా రత్న నిర్వాహకులకు సహకరించిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాదములు. ఈ పురస్కార కార్యక్రమంలో అబస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు .భాస్కరా చారి, కుమారస్వామి బ్రహ్మం రమేష్ సుధాకర్, శ్రీకాంత్ ,రామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ఎన్నికల కన్వీనర్గా దామెరుప్పుల శేఖర్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): బిజెపి మండల ఎన్నికల కన్వీనర్ గా ఖాదర్ పేట గ్రామానికి చెందిన దామెరుప్పుల శేఖర్ ను నియమించినట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్ లు ఆదివారం తెలిపారు. బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆదేశాల మేరకు లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని మండల ఎన్నికల కన్వీనర్ గా నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఎన్నికల మండల కన్వీనర్ గా నియమించినందుకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.